ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 02ND AUGUST 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 137 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 02 ఆగస్టు 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :137 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణకే గర్వకారణం

- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన
- పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1 తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక

➢ 2వ పేజీలో..



## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై

# సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

హైదరాబాద్,ఆగస్ట్1: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు

➢ మిగతా 2వ పేజీలో..

# వ్యవసాయ మార్కెట్లలో పూర్తి డిజిటలీకరణ..



- డిజిటల్ బాటలో వ్యవసాయ మార్కెట్లు
- మార్కెట్ కమిటీల ఆటోమేషన్‌కు ఆదేశాలు..
- కొనుగోళ్లు, లావాదేవీలన్నీ డిజిటల్ విధానంలోనే
- సౌర విద్యుత్ వ్యవస్థలు, పత్తి కొనుగోళ్ల
- కోహెడ పండ్ల మార్కెట్ పనులు వేగవంతం చేయాలి
- అధికారులకు మంత్రి తుమ్మల సూచనలు

హైదరాబాద్,ఆగస్ట్1 రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖను పూర్తిస్థాయిలో డిజిటలీకరించి పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, మార్కెట్ యార్డుల అభివృద్ధిపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ పక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ,ఎగ్జిట్ వ్యవస్థలను ఒకే డిజిటల్ ఎ÷-లాట్‌ఫారంపై అనుసంధానం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లోనూ అమలు చేసి, వాహనాల ప్రవేశం, నిష్క్రమణ, తూకం, కొనుగోలు లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోదు అయ్యేలా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో

➢ మిగతా 2వ పేజీలో..



## ఉప్పల్ నల్ల చెరువుకు మహర్దశ

### హైడ్రా పునరుద్ధరణతో జలకళ

హైదరాబాద్,ఆగస్ట్1 ఒకప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు నీటితో కళ తప్పిన ఉప్పల్ నల్లచెరువు ఇప్పుడు వర్షపు నీటితో కళకళలాడుతోంది. హైడ్రా చేపట్టిన సమగ్ర పునరుద్ధరణ పనుల ఫలితంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు వరద నీటితో నిండిపోయి మళ్లీ జీవం పోసుకుంది.

హైడ్రా చేపట్టిన పునరుద్ధరణలో భాగంగా వరద నీరు చెరువులోకి చేరేలా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసింది. అదే సమయంలో మురుగు నీరు చెరువులోకి రాకుండా ప్రత్యేక బైపాస్ కాలువను నిర్మించింది. దీంతో భారీ వర్షాల సమయంలో వరద నీరు సురక్షితంగా చెరువులోకి చేరుతుండగా, ఎగువ ప్రాంతాల్లో నీటి నిల్వ, ముంపు సమస్యలు గణనీయంగా తగ్గాయి. పునరుద్ధరణలో భాగంగా 10 ఎకరాలకు పైగా ఆక్రమణలను తొలగించి, చెరువు విస్తీర్ణాన్ని దాదాపు 70 ఎకరాలకు పునరుద్ధరించారు. సుమారు రూ.20 కోట్ల

➢ మిగతా 2వ పేజీలో..

## పెట్టుబడులు లక్ష్యంగా సిఎం విదేశీ టూర్

- ఆగస్ట్ 20 నుంచి పది రోజుల పాటు వివిధ దేశాల్లో పర్యటన



హైదరాబాద్,ఆగస్ట్1 తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 8 వరకు దాదాపు 20 రోజులపాటు వివిధ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. అమెరికా, యూకే సహా మరికొన్ని కీలక దేశాలకు ఆయన వెళ్లనున్నట్టు సమాచారం. అయితే ఆయా దేశాల్లోని కంపెనీల ప్రతినిధులు, అపాయింట్‌మెంట్‌ల నేపథ్యంలో సీఎం టూర్ షెడ్యూల్ ఆగష్టు 20-23 తేదీల మధ్య ఉండవచ్చని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ పర్యటనలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి సంస్థలు, ప్రవాస భారతీయులతో సీఎం సమావేశాలు నిర్వహించనున్నారు. ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం టూర్ ఉండొచ్చని సమాచారం. అమెరికాలో చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్,

➢ మిగతా 2వ పేజీలో..



## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

- నీళ్లు మళ్లించే ఎపి కుట్రలు వేగమయ్యాయి
- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ

హైదరాబాద్,ఆగస్ట్1: గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను

➢ మిగతా 2వ పేజీలో..

## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు




- సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే
- చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య
- దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత

ముంబై,ఆగస్ట్1 ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలంటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం

➢ మిగతా 2వ పేజీలో..

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్1 ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను

➢ మిగతా 2వ పేజీలో..

## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

హైదరాబాద్,ఆగస్ట్1 తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉప్పల్ నల్ల చెరువుకు మహర్దశ

వ్యయంతో హైడ్రా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోంది. చెరువు జలవ్యవస్థను బలోపేతం చేసేందుకు నాచారం చెరువు, పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు చేరేలా రెండు ఇన్‌లెట్లను నిర్మించారు. అలాగే చెరువు పూర్తిగా నిండిన తర్వాత అదనపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా ఆధునిక ఔట్‌లెట్‌ను ఏర్పాటు చేశారు. జల సంరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వాకింగ్ ట్రాక్, బలమైన ప్రధాన కట్ట, చిన్నారుల ఆట స్థలం, ఓపెన్ జిమ్, పచ్చదనంతో కూడిన వినోద ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కుటుంబాలతో వచ్చి విశ్రాంతి తీసుకునే నగరంలోని ప్రధాన వినోద కేంద్రంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ప్రధాన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మూడు చెరువులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిన హైడ్రా, ఉప్పల్ నల్లచెరువును కూడా త్వరలో హైదరాబాద్‌కు మరో కీలక జలవనరుగా, ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడుతోంది.

## పెట్టుబడులు లక్ష్యంగా సిఎం విదేశీ టూర్

ఏఐ కంపెనీలతో, లండన్‌లో గ్లోబల్ ఫైనాన్షియల్ ఇన్వెస్టర్లు, విద్యా సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపే అవకాశం ఉంది. అలాగే గతంలో విదేశీ పర్యటనల సంద ర్భంగా పలు అంతర్జాతీయ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో.. ఆయా కంపెనీల ప్రతినిధులతోనూ రేవంత్ భేటీ అయ్యే అవకాశాలున్నాయి. చట్టసభల్లోకి ప్రవేశించే వయసును 21కి తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తీర్మానం చేసేందుకు ఆగస్టు 17-18 తేదీల్లో ఒక రోజు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇక వర్షాకాల సమావేశాలను సెప్టెంబరు మూడో వారంలో వారంపాటు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఆగస్టులో సీఎం విదేశీ పర్యటనకు ప్రాథమిక షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో.. సెప్టెంబరు రెండో వారం వరకు ఆయన తిరిగి రాష్ట్రానికి వస్తారని, మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు ఉంటాయనే చర్చ సచివాలయంలో జరుగుతోంది.

## వ్యవసాయ మార్కెట్లలో పూర్తి డిజిటలీకరణ..

జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. రానున్న పత్తి కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు సన్నద్ధత అవసరమని మంత్రి పేర్కొన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో ఆగస్టు తొలి లేదా రెండో వారంలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గుర్తించిన లోపాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం పూర్తిగా రైతులకే అందేలా చూడాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వచ్చే నెలలోగా ఫీజిబిలిటీ నివేదికలు సేకరించి, సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించి నవంబర్ నాటికి అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెటింగ్ శాఖలో కొనసాగుతున్న అన్ని ఇంజినీరింగ్ పనులకు స్పష్టమైన గడువులు నిర్ణయించి, ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే పనులను ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు అప్పగించి వేగవంతం చేయాలని సూచించారు. కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ డిజైన్లను వచ్చే వారంలో ఖరారు చేసి, ముఖ్యమంత్రి అనుమతితో వచ్చే నెలలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మార్కెటింగ్ శాఖలో ఇంజినీరింగ్, పరిపాలన విభాగాల్లో ఉన్న సిబ్బంది కొరతను గుర్తించి అదనపు పోస్టుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ డైరెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, నిర్మల్, ఖమ్మం జిల్లాలకు చెందిన ఆయిల్ పామ్ రైతు సంఘాల ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి పలు సమస్యలను వివరించారు. నాణ్యమైన మొక్కలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచడం, ప్రతి మండలంలో ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రం ఏర్పాటు, బ్యాంకు రుణాలు, యంత్ర పరికరాలపై సబ్సిడీ, కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు వంటి అంశాలపై వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి, ఆయిల్ పామ్ రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ దేశంలోనే ఆయిల్ పామ్ సాగుకు అత్యంత అనుకూల ప్రాంతమని, ఈ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు కోరిన వెంటనే నాణ్యమైన మొక్కలు అందేలా కంపెనీలకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## త్వరలో నామినేటెడ్ పోస్టులు: తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్1 తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

### రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై

## సెలక్ట్ కమిటీ చర్చ

దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ ఛైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ౖ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా

దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్?కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లోద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణకే గర్వకారణం

- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన
- పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1 తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుండడాన్ని గుర్తించి, ప్రాజెక్ట్ పూడికతీతకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని రైతులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణ విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న శాస్త్రీయ చర్యలను సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా ఏకీభవించిందని వివరించారు. ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, అది ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగమని స్పష్టం చేసిన మంత్రి.. దాన్ని కూడా తామే కట్టినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన డ్యాములు 60 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రం కొద్ది ఏళ్లకే ధ్వంసం అయ్యాయని ఎద్దేవా చేశారు. కేవలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లానే కాకుండా దక్షిణ తెలంగాణ సాగునీటి పరిస్థితులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్‌కు కూడా ఎగువ నుండి నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రతిభకు పదను పెడితే సాధ్యం కానిదేదీ లేదు

- కమ్యూనికేషన్ స్కిల్స్ ఎల్లవేళలా అవసరం
- నిరంతర అధ్యయనం తోనే ఉన్నతశిఖరాలకు చేరుకుంటాం
- బాసర విద్యార్థులతో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి

బాసర,ఆగస్ట్1: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెడితే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర మాజీ డీజీపీ కె. మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్జీయూకేటీ విశ్వవిద్యాలయంలో పీయూసీ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మహేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభకు సరైన దిశ చూపిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. జీవితంలో ఉన్నత విజయాలను సాధించాలంటే నిరంతర అధ్యయనం, కఠిన క్రమశిక్షణ, సమయపాలన, సానుకూల దృక్పథం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భాషా ప్రావీణ్యం, స్టబెక్టుపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి అంశంపై జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని అలవర్చుకుంటే విజయాన్ని సులభంగా చేరుకోవచ్చని చెప్పారు. తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలు, కఠోర శ్రమ, పట్టుదల, నైతిక విలువలతో కూడిన జీవనశైలే తనను ఉన్నత స్థానానికి చేర్చాయని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో నూతన పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. డాక్టర్ మహేందర్ రెడ్డి వంటి విశిష్ట వ్యక్తుల అనుభవాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, డీన్లు, అధ్యాపకులు, పరిపాలనాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కిచెన్ గోడ పగుళ్లు

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి ఆవేదన



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షర న్యూస్:
గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కిచెన్ గోడ పగుళ్లు ఏర్పడి కొంచెం ఒక పక్కకు ఒరిగింది. వివరాల్లోకి వెళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన నల్లూరి లింగయ్యకు సంబంధించిన ఇల్లు కిచెన్ గోడ మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు క్రాక్ లు ఏర్పడి ఒక పక్కకు ఒరిగింది. బాధితుడు లింగయ్య చెప్పిన వివరాల ప్రకారం గత నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగా నిర్మించిన కిచెన్ గోడ ఇలా వర్షాలకు పగుళ్లు ఏర్పడడంతో ఆయన మానసిక వేదన గురయ్యాడు. దీంతో ఆయనకు దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. పేద రజక వర్గానికి చెందిన లింగయ్య రెక్కాడితే గాని, డొక్కాడని బాధితుడికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాడు.

## పాపన్న గౌడ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



సూర్యాపేట /నేరేడుచర్ల / ఆగస్టు 1 / అక్షరం న్యూస్:
నేరేడుచర్లలో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376వ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే జయంతి వేడుకలకు గౌడ సోదరులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో స్పెక్ట్రా స్కూల్ సమీపంలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, 4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ప్రిన్సిపల్ నీరజ







నేరేడుచర్ల / ఆగస్టు 1 / అక్షరం న్యూస్:
ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరేడుచర్లలో ఎన్ఎస్ఎస్, స్టూడెంట్ కౌన్సిలర్ గణేష్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. నీరజ మాట్లాడుతూ విద్యార్థులు మహిళల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హేమలత, శైలజ, రేవతి, అధ్యాపకులు వెంకటరమణ, సైదులు, నర సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 127 మంది బాలలకు రక్షణ.. జిల్లాలో

# విజయవంతంగా ముగిసిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్





సూర్యాపేట టౌన్ / ఆగస్టు 1 / అక్షరం న్యూస్:
సూర్యాపేట జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, నిరాదరణకు గురైన పిల్లల రక్షణ లక్ష్యంగా నిర్వహించిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నెల రోజుల పాటు జిల్లా పోలీసు, బాలల రక్షణ, మహిళా సంక్షేమ, కార్మిక, రెవెన్యూ, వైద్య శాఖల సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో 127 మంది బాలలను గుర్తించి రక్షించామని వెల్లడించారు. రక్షించబడిన వారిలో తెలంగాణకు చెందిన 56 మంది (52 మంది బాలురు, 4 మంది బాలికలు), ఇతర రాష్ట్రాలకు చెందిన 71 మంది (65 మంది బాలురు, 6 మంది బాలికలు) ఉన్నారని తెలిపారు. వీరందరినీ అధికారులు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు సురక్షితంగా అప్పగించారని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా 90 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. బాలలను వెట్టిచాకిరికి గురిచేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలల రక్షణ కోసం పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను పనులకు పంపకుండా విద్యాభ్యాసం వైపు ప్రోత్సహించాలని, ప్రభుత్వం ఉచిత విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తోందని గుర్తుచేశారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్‌లో విశేషంగా పనిచేసిన పోలీసు సిబ్బంది, బాలల రక్షణ అధికారులు, వివిధ శాఖల అధికారులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుం అలీ, మహిళా ఎస్ఐలు, బాలల రక్షణ అధికారులు, కార్మిక శాఖ సిబ్బంది, ముస్కాన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.



# పెరటి తోటలతో పోషకాహారం -- గ్రామీణ మహిళలకు అవగాహన





సూర్యాపేట /గరిడేపల్లి / ఆగస్టు 1 / అక్షరం న్యూస్:
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులు, గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ (పెరటి తోటల పెంపకం) ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినులు మాట్లాడుతూ, ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లోని ఖాళీ స్థలాన్ని వినియోగించుకుని పెరటి తోటను ఏర్పాటు చేసుకుంటే తాజా, పోషక విలువలు అధికంగా ఉన్న సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజూ పొందవచ్చని తెలిపారు. దీనివల్ల కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయల కొనుగోలు ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నేల తయారీ, సరైన విత్తనాల మధ్య దూరం, నీటి యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు నివారణ, సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పెరటి తోటల కోసం అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కేవీకే గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థినులు రితిక, స్నేహవల్లి, సుచరిత, అనూష, వినయశ్రీ, దివ్యతో పాటు రైతులు, గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాపాడాలి : బి ఎన్ ఆర్ కే స్ ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్




హనుమకొండ, ధర్మసాగర్, ఆగస్టు1, అక్షరం న్యూస్

కార్మికుల హక్కులను కాలరాయకుండా వారికి ఉండే హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం(బి ఎన్ ఆర్ కే స్) ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ అన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దారి పల్లి చంద్రం ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్ అధ్యక్షతన హనుమకొండలో నాయకుల సమావేశం సమావేశం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, దశరథం, రాష్ట్ర సలహాదారులు తేలు సారంగపాణి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఇమ్మడి రాజు, నాయకులు రాజారపు స్వామి, హనుమకొండ టౌన్ అధ్యక్షులు సిరికొండ బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలోని 14 మండలాల కమిటీలను టౌన్ కమిటీలను ఏర్పాటు చేసి వచ్చేనెల 4 వ తారీఖున ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి, వారికి తగిన బాధ్యతలను అప్ప చెప్తామన్నారు. 1996 చట్టంలోని కార్మిక సంక్షేమ పథకాలను సాధించుకోవడానికి కార్మికులంతా ఏకమై పోరాడాలని అన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలని వాటి వల్ల కార్మికులు వారి హక్కులను కోల్పోవడం కాకుండా వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గిన్నారపు రవి, రేణిమల్ల శ్యామ్, నగరబోయిన సాయి , లింగస్వామి, మీనుగు రవి, రాజు, శ్యామ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్ భరోను విజయవంతం చేయాలని ఎన్టిపిసి లేబర్ గేట్ వద్ద కరపత్రాలు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10న తలపెట్టిన 'జైల్ భరో'ను జయప్రదం చేయాలనీ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఎన్టీపీసీ ప్లాంట్ గేటు-2 వద్ద యూనియన్ ఆధ్వర్యంలో జైల్ భరోను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ చేశారు.అనంతరం గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని దేశం నుండి తరిమికొట్టిన స్ఫూర్తితోనే, నేడు కార్మికులు, రైతులు, ప్రజలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు మరియు ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అలాగే కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలనీ,విద్యుత్ సవరణ బిల్లు-2025 తక్షణమే ఉపసంహరించుకోవాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం తీసుకురావాలని, రుణ విమోచన చట్టం చేయాలని , ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ, నిధులను పెంచాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని గ్రామగ్రామాన, బస్తీల్లో, పారిశ్రామిక వాడల్లో విస్తృతంగా ప్రచారం చేసి, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాటమే శరణ్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండి యాకూబ్, ఉపాధ్యక్షులు దండ రాఘవరెడ్డి, కాదాసీ మల్లేష్, కే రాజ్ కుమార్, ఏ చంద్రమౌళి, ఎల్ దేవేందర్ రెడ్డి, బి వెంకన్న, రవి,పరమేష్, కనకయ్య, రహమత్ అలీ, హనుమయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూలైలో ఆర్జీ--1 ఏరియాలో ఉత్పత్తి, సంక్షేమ కార్యక్రమాల్లో పురోగతి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: సింగరేణి రామగుండం ఆర్జీ--1 ఏరియా జూలై--2026లో బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రత, వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు ఆర్జీ--1 ఏరియా జీఎండీ లలిత్ కుమార్ తెలిపారు.జూలై నెలలో ఏరియా నుంచి 3,03,367 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేశారు. ఓబీ తొలగింపులో 15.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.94 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 95 శాతం లక్ష్యాన్ని సాధించారు. ఉద్యోగుల గృహనిర్మాణ రుణాలు, వైద్య పథకాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, కారుణ్య నియామకాల దరఖాస్తుల పరిష్కారంలో వేగంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూలలో 14 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కల్పించారు. మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో చేపల చెరువుల పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించి మత్స్యకారులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.రామగుండం ఏరియా ఆసుపత్రిలో నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. జీడీకే--1ఽ3 ఇంక్లైన్‌లో భద్రతా



అవగాహన సదస్సు నిర్వహించి గని ప్రమాదాల నివారణ, అగ్నిమాపక పరికరాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అత్యవసర సేవల కోసం నూతన ఎస్కార్ట్ వాహనాన్ని ప్రారంభించారు.జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి పనులను నిపుణుల బృందం పరిశీలించగా, గుర్తింపు సంఘం ప్రతినిధులతో కార్మిక సమస్యల పరిష్కారంపై సమావేశం నిర్వహించారు. జీడీకే--11, జీడీకే--1ఽ3 ఇంక్లైన్ గనుల్లో వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. తాడిచర్ల--2 బ్లాక్ మైనింగ్ లీజు సాధన విజయోత్సవాలను నిర్వహించారు.స్వచ్ఛతా కార్యక్రమాలు, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం, 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం బహుమతుల ప్రదానోత్సవం, కాంట్రాక్టు కార్మికులకు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించారు. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా ఏరియా వ్యాప్తంగా 10 వేల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ద్వారా సోలార్ ప్యానెల్, గ్రాఫిక్ డిజైనింగ్ కోర్సులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రామగుండం ఏరియా ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ ట్రయల్ రన్ కొనసాగుతుండగా, త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జీడీకే--2ఏ మోరి ఆధునీకరణ, కార్మిక కాలనీల్లో వర్షాకాల డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఉత్పత్తి, భద్రత, కార్మిక సంక్షేమం, వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడం వల్ల జూలై నెలలో అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించామని జీఎండీ లలిత్ కుమార్ తెలిపారు.ఇది పత్రికా ప్రచురణకు అనువుగా ఉంది. ఈనాడు శైలిలో ఉన్నట్లుగా అనవసర వివరాలు తొలగించి, చదవడానికి సులభంగా ఉండే విధంగా రూపొందించాను.

# శ్రీ వాసవ్య విద్యాలయంలో ఘనంగా బోనాల వేడుకలు





- అమ్మవారికి బోనం సమర్పించిన బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి
- గోదావరిఖని రమేష్‌నగర్‌లోని శ్రీ వాసవ్య విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు...
- ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు..
- ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాల శోభాయాత్ర నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి జయజయధ్వానాల మధ్య నిర్వహించిన వేడుకలు భక్తిపారవశ్యాన్ని నింపాయి..

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. బోనాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణలోని ప్రతి ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కూడా చిన్నప్పటి నుంచే పరిచయం చేయడం ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలల్లో



ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవం, భక్తి, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాల పండుగ విశిష్టతను వివరించి, ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర్లపల్లి ప్రజలకు త్వరలో పునరావాస ఫ్లాట్లు






- ఎన్నికల హామీ అమలు దిశగా చర్యలు: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గంలోని వీర్లపల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన పునరావాస హామీని అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర్లపల్లి గ్రామ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చుతానని చెప్పానని, ఆ మాటను నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం తరపున అన్ని స్థాయిల్లో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ ప్రభావంతో వీర్లపల్లి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం, ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం గ్రామ పునరావాస సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపామని, జిల్లా కలెక్టర్‌తో పలుమార్లు సమావేశమై పునరావాస ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు.వీర్లపల్లి గ్రామంలోని 250కు పైగా కుటుంబాలకు పునరావాసంగా ఫ్లాట్లు నిర్మించి అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇప్పటికే పరిశీలించామని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఫ్లాట్లు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప్ సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొక్కిరాల శ్రీనివాస్‌తో పాటు వీర్లపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పునరావాస సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అన్ని దానాలకన్న అన్నదానం మిన్న

- మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / ఆగష్టు 1, / అక్షరం న్యూస్.

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటి పెల్లి భూపతి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం మరియు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాటిపల్లి భూపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, శివనాత్రి ప్రసాద్ , రమేష్ , జర్నలిస్టులు కత్తర్ల చందర్, ముంజ శ్రీనివాస్, పెగడ మధు, బోయిరి అశోక్, స్నేహితులు నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా నాలుగోసారి అధ్యక్షుడిగా మహమ్మద్ అప్సర్

- శ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలి



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ ఆగష్టు 1 (అక్షరం న్యూస్ )

కొత్తగూడ మండలం లోనిశ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ (రిజిస్ట్రేషన్ నెం. 426/2026) నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా, సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా లిమహమ్మద్ అప్సర్లి వరుసగా నాలుగోసారి ఎన్నికై సభ్యుల విశ్వాసాన్ని మరోసారి పొందారు.. ఉపాధ్యక్షుడిగా లినక్క నరేష్లి, ప్రధాన కార్యదర్శిగా లితాళ్లపల్లి రవిలి, కోశాధికారిగా లితజ్నోతు బాలులి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఆటో కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన నాయకులను యూనియన్ సభ్యులు అభినందిస్తూ, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గోదావరిఖని, పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రులకు 43 లక్షలతో రెండు అంబులెన్సులు అందించిన ఎన్టిపిసి



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ రామగుండం గోదావరిఖని, పెద్దపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు మొత్తం రూ.43.50 లక్షల విలువైన రెండు అంబులెన్సులను అందజేసింది. ఈ అంబులెన్సులను ఎన్టీపీసీ రామగుండం కార్యనిర్వాహక సంచాలకుడు (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత జెండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ప్రధాన మహా ప్రబంధకులు, వివిధ విభాగాల అధిపతులు, కార్మిక సంఘాలు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు, మానవ వనరుల విభాగం అధికారులు పాల్గొన్నారు.ఎన్టీపీసీ అందజేసిన ఈ అంబులెన్సుల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఆసుపత్రులకు తరలించేందుకు అవకాశం కలుగనుంది. దీంతో అత్యవసర వైద్య సేవలు మరింత బలోపేతం కావడంతో పాటు, స్పందన సమయం తగ్గి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో వైద్యం అందించేందుకు వీలు కలుగుతుంది. అలాగే గోదావరిఖని, పెద్దపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల వైద్య సేవల సామర్థ్యం మరింత మెరుగుపడనుంది.ప్రజారోగ్య సేవలను బలోపేతం చేయడం, స్థానిక ప్రజల సంక్షేమానికి తోడ్పడడం పట్ల ఎన్టీపీసీ రామగుండం నిరంతరం కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నేతలు సాగర్ రాజు, వేముల కృష్ణయ్య ఏఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,పిల్లల భద్రతే 'ఆపరేషన్ ముస్కాన్' లక్ష్యం






- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ
- అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో 'ఆపరేషన్ ముస్కాన్--XII విజయవంతం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు పిల్లల భద్రతను పరిరక్షించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు,మెకానిక్ షాపులు,హోటళ్లు, వివిధ పరిశ్రమలు, సంస్థలు,ఇతర వ్యాపార సంస్థలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించడం లేదా అవసరమైతే బాలల సంరక్షణ గృహాలకు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్--శ×× కార్యక్రమాన్ని పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులు,సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ,బాలల సంరక్షణ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కమిషనరేట్ పరిధిలోని ప్రతి డివిజన్‌కు ఒక ఎస్ఐతో పాటు నలుగురు పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఏడాది జూలై 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--శ××లో కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 278 మంది బాలబాలికలను గుర్తించి రక్షించినట్లు వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో 130 మంది బాలురు,21 మంది బాలికలు, మొత్తం151 మంది బాలలను గుర్తించి రక్షించగా,11 కేసులు నమోదు చేసి12 మందిని అరెస్టు చేశారు.మంచిర్యాల జిల్లా పరిధిలో 102 మంది బాలురు,25 మంది బాలికలు, మొత్తం 127 మంది బాలలను గుర్తించి రక్షించగా,6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు,బాల కార్మికులుగా పనిచేయిస్తున్నట్లు, లేదా తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్--1098 లేదా డయల్--100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆపరేషన్ ముస్కాన్--శ×× విజయవంతానికి సహకరించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది మరియు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.






## ఎన్టీపీసీ రామగుండంలో ఆరుగురు ఉద్యోగులకు ఘన పదవీ విరమణ వీడ్కోలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్టీపీసీ రామగుండంలో శుక్రవారం పదవీ విరమణ పొందిన ఉద్యోగులు జి. సురేష్ కుమార్, తమ్మిశెట్టి రమేష్, కె. లచ్చయ్య, వై. సీతారామయ్య, కందుల సత్తయ్య, సీహెచ్. రామయ్యలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంత పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, సంస్థ అభివృద్ధికి వారు అందించిన సేవలను కొనియాడారు. వారి కృషి, అంకితభావం సంస్థకు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.అంతకుముందు ఉదయం ఎన్టీపీసీ ఎకో పార్క్‌లో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పేర్లతో ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి, ఆ జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు, సత్యనారాయణ రెడ్డి ఐ ఎన్ టి యు సి నేత కృష్ణయ్య యూనియన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణపొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు





## ఇండస్ట్రియల్ పార్క్ ఏరియా ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ఈ నెల 3వ తేదీన మంత్రి పర్యటనకు రంగం సిద్ధం
- బహుళ పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి పర్యటన



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిపల్లి-రామగిరిఖిల్లా ప్రాంతంలోని ఇండస్ట్రియల్ పార్క్ ఏరియా ను శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బహుళ పరిశ్రమల ప్రతినిధులతో ఈ ప్రాంతంలో పర్యటించనున్నారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఆధ్వర్యంలో భూసేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు సుముఖంగా ఉన్నారు. ఈ క్రమంలో పలువురు ప్రతినిధులతో ఈ ప్రాంతంలో పర్యటించనున్న దృష్ట్యా ముందస్తుగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఆర్డీఓ కాసబోయిన సురేష్, తహసీల్దార్ పర్నంది సుమన్, మంథని డిఎల్ పిఓ మారుపట్ల కొమురయ్య, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్, చీఫ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, జోనల్ మేనేజర్ మహేశ్వర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సృజన్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రెహమాన్, ఆర్ఐ కె.మహేష్, సెక్రటరీ గంగుల సంతోష్, జిపిఒ పేరుక వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, కండె పోశం, బోగే సతీష్, పబ్బ మొగిలి, తన్నీరు ప్రదీప్, పీట్ల శేఖర్, బోగే ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అప్లికేషన్ ఆగస్టు 10వరకు పొడిగింపు

- ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి.
- షేక్ చాంద్ పాషా



కొండాపూర్ డివిజన్ అక్షరం ప్రతినిధి: ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ పూర్తి చేయని ఓటర్లు ఆగస్టు10వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎన్యుమరేషన్ పూర్తి చేయని ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి అవసరమైన వివరాలను సమర్పించాలని చాంద్ పాషా తెలిపారు.

## రిజర్వేషన్లు రద్దు కంటే ముందు కుల వివక్షను అంతం చేయాలి..

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచెప్యాల ప్రకాష్..**



హానుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 01/అక్షరం న్యూస్:–


దేశంలో కులవ్యవస్థ కొనసాగుతున్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే నని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలని కోరే ముందు కుల వివక్షను పూర్తిగా నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు.భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాల తరువాత కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు సామాజిక ఆర్థిక, విద్యా రంగాల్లో వివక్షను ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. కుల వివక్ష, కుల హింస, కులాంతర వివాహాల నేపథ్యంలో జరిగే హత్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రిజర్వేషన్ల చరిత్రను ప్రస్తావిస్తూ 1902లో ఛత్రపతి సాహు మహారాజ్ వెనుకబడిన వర్గాలకు తొలిసారిగా రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. అనంతరం భారత రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించబడినట్లు తెలిపారు.జనాభా నిష్పత్తితో పోలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తక్కువ శాతం రిజర్వేషన్లు ఉండగా ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోసం ప్రత్యేకంగా 10 శాతం రిజర్వేషన్ కల్పించారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికీ అణగారిన వర్గాలకు చెందిన అనేక మంది గ్రామాలు పట్టణాల్లో పారిశుద్ధ్య పనులు మురుగు కాలువల శుభ్రత వంటి పనుల్లోనే అధికంగా కొనసాగుతున్నారని అన్నారు. ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లోనూ కుల వివక్ష కారణంగా అవమానాలు ఎదురవుతున్నాయని ఆరోపించారు.కాబట్టి కులవ్యవస్థ పూర్తిగా నిర్మూలించిన తరువాతే రిజర్వేషన్ల రద్దుపై చర్చ జరగాలని అప్పటి వరకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను రద్దు చేసే ప్రయత్నాలను బహుజన సమాజం వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 01: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల సమక్షంలో ఎం డగట్టాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం మహేందర్ అన్నారు. మండలం లోని కుర్చపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 3న వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించనున్న మండల సదస్సును జయ ప్రదం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 10వ తేదిన జరిగే జైలు భరోను విజయవంతం చేయాలని ముద్రించిన పోస్టర్లను వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటీయు నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అద్యక్షుడు తోటకూరి అనిల్, సీఐటీయు మండల నాయకుడు తోటకూరి నరేష్, మంచాల తిరుమల్, భూపాల్, వల్లపు వెం కన్న, మంచాల రాజు, మల్లేష్, వెంకటరాజు, పల్లెపు అనిల్, పార్నంది సాకేత్, సమ్మయ్య, కాసాని సాయి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జయలక్ష్మి పై కుట్రలను అడ్డుకోవాలి



TELANGANA SAGARA SANGHAM
Regd. No. 1034/2014
# 3-67/3/66, Netaji Nagar, Serilingampally, R.R. Dist, Hyderabad - 500019.
Email: telanganasagarasangham@gmail.com

Hon'ble President : Muthyala Harikishan Sagara Cell : 9490693399 | President : Uppari Shekar Sagara Cell : 9000227111 | General Secretary : Gowrakka Satyam Sagara Cell : 9010741777 | Treasurer : Kumara Swamy Sagara Cell : 9849417538

Dated: 01.08.2026

To,
Shri. Shiv Pratap Shukla Ji,
The Hon'ble Governor of Telangana
Raj Bhavan, Hyderabad

Subject: Representation seeking protection of JNTUH Registrar Dr. A. Jaya Lakshmi from alleged discriminatory attempts to remove her from office

Respected Hon'ble Governor Sir,

We, the members of Telangana Sagara Sangham, respectfully submit this representation seeking your kind intervention to uphold the principles of social justice, equality, and the autonomy of Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH).

It has come to our notice that undue pressure is allegedly being exerted on the Vice-Chancellor to replace the present Registrar, Dr. A. Jaya Lakshmi. We are deeply concerned by reports that these attempts are influenced by the fact that she belongs to the Backward Classes (BC) community and is a woman.

Dr. A. Jaya Lakshmi has reached the position of Registrar solely through her hard work, dedication, integrity, and outstanding professional performance. She rose through the ranks of the University from a lower-level position, earning every promotion on merit and proving her administrative capability at every stage of her career.

Her appointment is of historic significance, as she is the first woman Registrar in the history of JNTUH and also the first woman Registrar from the BC community. Her achievement is a source of inspiration to thousands of women and members of the Backward Classes who aspire to reach leadership positions through merit and perseverance.

Any attempt to remove or side line such a deserving officer on the basis of caste or gender would not only undermine the constitutional principles of equality and social justice but would also send a deeply discouraging message to women and members of marginalized communities serving in public institutions.

We, therefore, humbly request your good office to:

1. Ensure that no undue or external pressure is exerted on the Vice-Chancellor regarding the position of the Registrar.
2. Direct that any decision concerning the Registrar's office be taken strictly on the basis of law, merit, transparency, and institutional requirements.
3. Protect the constitutional rights and dignity of officers belonging to the BC community and women serving in public institutions.
4. Order an impartial inquiry if any external interference or discriminatory practices are found in this

- రాజ్యాంగ విలువలను కాపాడాలి
- రాష్ట్ర గవర్నర్ కు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర వినతి

హైదరాబాద్ అక్షరం ప్రతినిధి: ఆగస్టు 1: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆస్కాని జయలక్ష్మి పై అన్యాయంగా తొలగించాలని కొందరు నాయకులు చేస్తున్న కుట్రల పై చర్యలు తీసుకొని రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల కు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర విన్నపాన్ని తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి కలిగి రాజ్యాంగ హోదాలో ఉన్న విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ పై రాజకీయ పలుకుబడిని వినియోగించి ఒత్తిడి తీసుకువచ్చి అనేక సంవత్సరాలుగా అంకితభావం తో ఉత్తమమైన సేవలు అందిస్తూ అర్హత సాధించి బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ జయలక్ష్మి పై చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డా. ఎ. జయలక్ష్మి విశ్వవిద్యాలయంలో దిగువ స్థాయి ఉద్యోగం నుంచి తన కృషి, అంకితభావం, ప్రతిభ, నిజాయితీతో ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు రిజిస్ట్రార్ స్థాయికి చేరుకున్నారని, ఆమె సాధించిన ప్రతి పదోన్నతి ఆమె పనితీరు, అర్హత మరియు సేవా నిబద్ధతకు గుర్తింపు అని తెలిపారు. నిజాయితీ గల అధికారిని వెనుకబడిన (బిసి, సగర/ఉప్పర) వర్గానికి సంబంధించిన ఆధారంగా చేసుకొని పదవి నుంచి తప్పించే ప్రయత్నాలు జరిగితే, అది భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం సమాన అవకాశాల స్ఫూర్తికి విరుద్ధమని, అంతేకాకుండా బీసీ వర్గాలకు చెందిన ఉద్యోగులు మరియు మహిళల్లో తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించే చర్యగా నిలుస్తుందని వివరించారు. కావున తమరికి వినమ్రంగా తెలియజేయు అంశాలు.


1. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్‌పై ఎటువంటి అనుచిత ఒత్తిళ్లు లేకుండా చూడాలని.

2. రిజిస్ట్రార్ పదవికి సంబంధించిన ఏ నిర్ణయం అయినా చట్టబద్ధంగా, పారదర్శకంగా, అర్హతల ఆధారంగా మాత్రమే తీసుకునేలా ఆదేశించాలని.

3. బీసీ వర్గాలకు చెందిన అధికారులు మరియు మహిళల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాలని.

4. ఈ వ్యవహారంలో రాజకీయ, ఇతరుల జోక్యం ఉన్నట్లయితే నిష్పాక్షిక విచారణ జరిపించాలని.

రాజ్యాంగ పరిరక్షకులుగాతమరు ఈ అంశంలో జోక్యం చేసుకొని న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని తెలంగాణ సగర/ఉప్పర సంఘం రాష్ట్ర కమిటీ విశ్వసిస్తోందని ఉప్పరి శేఖర్ సగర రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు.



TELANGANA SAGARA SANGHAM
Regd. No. 1034/2014
# 3-67/3/66, Netaji Nagar, Serilingampally, R.R. Dist, Hyderabad - 500019.
Email: telanganasagarasangham@gmail.com

Hon'ble President : Muthyala Harikishan Sagara Cell : 9490693399 | President : Uppari Shekar Sagara Cell : 9000227111 | General Secretary : Gowrakka Satyam Sagara Cell : 9010741777 | Treasurer : Kumara Swamy Sagara Cell : 9849417538

We have full faith that, as the Chancellor of JNTUH and the Constitutional Head of the State, Your Excellency will ensure that justice, fairness, and the values enshrined in the Constitution of India are upheld. We shall remain grateful for your kind intervention.

Yours faithfully,

Uppari Shekar Sagara
President
Telangana State Sagara Sangham

Copy to:

- Shri. Anumula Revanth Reddy Garu – Chief Minister, Govt. of Telangana
- Chief Secretary – Govt. of Telangana
- Principal Secretary – Higher Education Govt. of Telangana

# మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి







- **జీఎం కార్యాలయం ఎదుట ఐ.ఎన్.టి.యూ.సి భారీ ధర్నా.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఆగస్ట్ 1/అక్షరం న్యూస్ –:

మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలనే డిమాండ్ తో ఐఎన్టీయూసీ శ్రేణులు మందమర్రి జీఎం కార్యాలయం ముందు భారీ ధర్నా చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలమేరకు ధర్నా చేశారు. మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల , నుండి వివిధ డిపార్ట్మెంట్ లనుండి భారీ సంఖ్యలో కార్మికులు, ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు, శ్రేణులు తరలివచ్చి ఏజెంట్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జీఎం కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్స్‌ను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలనీ నాయకులు నినాదాలు చేశారు. కేంద్రకమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య లు మాట్లాడుతూ సింగరేణికి ఈ బ్లాక్తో భవిష్యత్తు బలోపేతం అవడంతో పాటు ఉద్యోగాల కల్పనకు, కార్మికుల భవిష్యత్తుకు మరింత భరోసా ఏర్పడుతుందని పేర్కొన్నారు. మణుగూరు డిప్ సైడ్ ఓపెన్ కాస్ట్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే వరకు పోరాటాన్ని ఏ మాత్రం విరమించబోమని, అవసరమైతే జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఏ స్థాయికైనా వెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఇవే కాకుండా సింగరేణికి ఏవైతే ఎక్స్‌ప్లోరేషన్ చేసి రెడీగా ఉన్న అన్ని గనుల గతంలో మాదిరిగానే డైరెక్ట్ గా ఎలికేషన్ చేయాలని అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్‌కు మెమోరాండం సమర్పించి మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు శంకర్ రావు, జగన్నాథ చారీ, రాపర్తి శ్రీనివాస్, మేకల రాజయ్య, బ్రాంచ్ నాయకులు కుక్కల ఓదెలు, దోరిశెట్టి చంద్రశేఖర్, ఇక్రముద్దీన్, ఆంజనేయులు పాటు అన్ని గనులు, విభాగాల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

- **సర్పంచ్ వల్లాల అశోక్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 01: సంపూర్ణ గ్రామాభివృద్ధే లక్ష్యంగా అంకిత భావంతో పని చేస్తున్నానని, అందుకు ప్రజలందరూ సహకరించాలని కోమల్ల సర్పంచ్ వల్లాల అశోకు అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శ నివారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ వానా కాలం సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణతో పాటు పూర్తి స్థాయిలో వీధి లైట్ల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. కోమల్ల వీరన్న గుట్టపై క్రషర్, గ్రానైట్ తవ్వ కాలకు గ్రామ పంచాయతీ అనుమతులు ఇస్తే గ్రామంలోని కొందరు నిరుద్యోగ యువకులకు ఉపాధి లభిస్తుందని, జీపీకి రాయల్టీ రూపం లోలభించే డబ్బులతో గ్రామాభివృద్ధి చేసుకోవడం సాధ్యమవుతుందని గ్రామస్థులు సర్పంచ్ కు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తిజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఎస్ కె ఆసిఫా, జీపివో విశ్వేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి శివరాత్రి యాకుబ్, ఉప సర్పంచ్ నర్ర అశోక్, వార్డు సభ్యులు వెలిశాల లావణ్య, బంద మహేశ్వరి, నల్ల రోహిణి, బొల్లపల్లి వెంకటస్వామి, బందకు మార్ తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేతో వివాదాలకు శాశ్వత పరిష్కారం

- రీసర్వేకు రైతులు సహకరించాలి
- సరిహద్దుల నిర్ధారణతో భూ హక్కులకు భరోసా.
- మండల తహాశీల్దారు బి.రాజేష్..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 01/అక్షరం న్యూస్:–

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధికారులకు పూర్తి సహకారం అందించాలని మండల తహాశీల్దారు బి. రాజేష్ సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో శనివారం నిర్వహించిన భూముల రీసర్వేపై రైతుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.భూముల రీసర్వే ద్వారా భూ సరిహద్దులు ఖచ్చితంగా నిర్ధారించబడతాయని దీంతో భవిష్యత్తులో తలెత్తే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకుని సర్వే అధికారులకు సహకరించాలని సూచించారు. సర్వే సమయంలో అధికారులు గుర్తించిన సరిహద్దులను జాగ్రత్తగా పరిశీలించాలని ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అపోహలను నమ్మకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు రీసర్వే ప్రక్రియలో పాల్గొనాలని రైతులకు సూచించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతుల భూ హక్కుల పరిరక్షణకు తోడ్పడటంతో పాటు భూ రికార్డులను పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం రైతులు రీసర్వేకు సంబంధించిన సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. అధికారులు సర్వే ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గద్ద కుమారస్వామి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీధర్, సర్వేయర్ వినయ్ భాస్కర్, గ్రామ జీపీఓ అనూష, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన జింకల ఎల్లేష్ యాదవ్ కు ఘనంగా సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / ఆగస్టు 01 / : ఆలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన జింకల ఎల్లేష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు, ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ, వార్డ్ సభ్యులు జెల్ల గణేష్,గడిపే నర్సింలు ,కలకుంట్ల రజిత, నాయకులు జక్కుల శ్రీశైలం,సిరిగిరి వెంకటేష్, ఆలేటి శ్రీశైలం, జూపల్లి తిరుపతి, ఆవుల కృష్ణమూర్తి, కలకుంట్ల, బాలయ్య,కలకుంట్ల, శ్రీకాంత్, బాధిని బాలయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా భూక్యా రమేష్ నాయక్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / ఆగస్టు 01 / : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బిల్యా నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా రమేష్ నాయక్ ని నియమించినట్లు తుర్కపల్లి మండల ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షుడు కోట సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ శనివారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు . నియామక పత్రాన్ని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియా శీలకంగా పాల్గొన్న ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పింఛన్ సౌకర్యంతో పాటు ప్రతి ఉద్యమ కారునికి గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యమ కారునికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల శ్రీనివాస్, ఉద్యమ కారుల సంఘం స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జి, కృష్ణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి, ఉద్యమ కారుల సంఘం జిల్లా నాయకుడు ,తెలంగాణ ఉద్యమ కారుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, నల్ల రాజు తదితరులు ఉన్నారు..

## ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / ఆగస్టు 01 / : శనివారం రోజు ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అలాగే, పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, మేధాశక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మాతృమూర్తులకు వివరించారు.అనంతరం ప్రభుత్వం అంగన్వాడీ చిన్నారులకు అందించిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యురాలు తవిటి శైలజ, అంగన్వాడీ టీచర్లు ఎద్దు ధనలక్ష్మి, మురారిశెట్టి వాణి, తవిటి జానకి, ఉగ్గే నాగమ్మ, ఆశా వర్కర్ సరిత, కానుగంటి భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలే అందించాలని, తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని పిలుపునిచ్చారు.





## మోడిఫైడ్ సైలెన్సర్లతో తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు...





- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రాఫిక్ పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ -:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకున్న ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మొత్తం 12 ద్విచక్ర వాహనాలు మోడిఫైడ్ సైలెన్సర్లతో నడుస్తున్నట్లు గుర్తించి, ఆయా వాహనదారులపై మోటారు వాహనాల చట్టం--1988 సెక్షన్ 190(2) ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించి వసూలు చేశారు. అనంతరం అన్ని వాహనాలకు అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి పోలీస్ స్టేషన్‌లో



స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగం వల్ల తీవ్రమైన శబ్ద కాలుష్యం ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, ఇటువంటి మార్పులు చట్టవిరుద్ధమని తెలిపారు. వాహనదారులు కంపెనీ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు





- **ప్రధాన నిందితుడి అరెస్టు.. నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలు స్వాధీనం.**

భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ -:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.134/2026 కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలు, ఇతర చరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వివరాలను వెల్లడించడం జరిగింది.భార్వాటీ శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితుడు తాను భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడుల పేరుతో మోసపూరితంగా డబ్బులు సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు. అలాగే బీకే నాయుడు అండ్ కో., రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు.సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకువచ్చి పోలీసు కస్టడీలో విచారించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా బాధితుల నుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బుతో భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఒక మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్ కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు.ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించడం, నేరార్జిత ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం, పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు.అధిక లాభాలు వస్తాయని, తక్కువ సమయంలో పెట్టుబడికి రెట్టింపు లేదా భారీ రాబడులు వస్తాయని చెప్పే వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మి డబ్బులు పెట్టవద్దని ప్రజలకు సూచించారు. ఆకర్షణీయమైన హామీలు, నకిలీ పత్రాలు, తప్పుడు ఒప్పందాలతో మోసగాళ్లు ప్రజలను మభ్యపెడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి ఆర్థిక నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు .



## కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్ క్వార్టర్ గార్డును సందర్శించిన పోలీస్ కమిషనర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌లోని క్వార్టర్ గార్డును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు.ఈ సందర్భంగా క్వార్టర్ గార్డు గదులు, పరిసరాలను పరిశీలించిన ఆయన వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం అధికారులతో మాట్లాడి సిబ్బంది వివరాలు,విధుల నిర్వహణ,ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో కూడా మాట్లాడి వారికి ఉన్న సమస్యలు, అందుబాటులో ఉన్న వసతులు,మహిళా సిబ్బందికి కల్పించిన విశ్రాంతి గది (రెస్ట్ ప్లేస్) గురించి ఆరా తీశారు.సిబ్బంది కోరిన అవసరమైన వసతులు,ఏర్పాట్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మూకమామిడి అభివృద్ధికి పెద్దపీట వేస్తా - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /ఆగస్టు1 / అక్షరం న్యూస్ –:
మూకమామిడి పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయనను గడుగులపల్లి క్యాంపు కార్యాలయంలో సర్పంచి కోర్సా ఆదిలక్ష్మి, గ్రామస్థులు శాలువాతో సత్కరించి వినతిపత్రం అందజేశారు.
?గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఏకలవ్య పాఠశాల సమస్యలు, సీతారామ కాలువ నీటి విడుదల, రామాలయ అభివృద్ధి తదితర అంశాలను వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యార్థుల ఆన్‌లైన్ తరగతుల కోసం ఇంటర్నెట్ సిగ్నల్ సమస్యను వెంటనే స్పందించి టవర్ ఏర్పాటుకు అనుమతులు ఇప్పించారు. రైతు పొలాల బాటలకు ఎమ్మెల్యే నిధుల నుంచి గ్రావెల్ రోడ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మూకమామిడి ప్రాజెక్టును గొప్ప పర్యాటక కేంద్రంగా మారుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో రెండో విడత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు రానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచి, నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి శ్రీను, వట్టం శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో వైభవంగా బోనాల వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ముకలపల్లి /ఆగస్టు 1 / అక్షరం న్యూస్ –:
స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోయారు. బాలికలు భక్తిశ్రద్ధలతో శిరస్సుపై బోనాలను ఎత్తుకొని రాగా, బాలురు పోతురాజుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణ అంతా భక్తిపారవశ్యంతో, కోలాటాలు, నృత్యాలతో కోలాహలంగా మారింది.?ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిప్రధానోపాధ్యాయురాలు మడకం కమల కుమారి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను, పండుగల విశిష్టతను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచే మన ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ బోనాల వేడుకలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారుఈ వేడుకల నిర్వహణలో ఆచార్య బృందం సభ్యులు కళ్యాణి, ఉషారాణి, త్రివేణి, రామలక్ష్మి, పెద్దారామ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెలుగుల దిశగా దశాబ్దాల చీకటి ప్రయాణం ..

- గంగిరెద్దుల, రాజాల కుటుంబాల జీవితాల్లో కొత్త అధ్యాయం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో తీరిన దశాబ్దాల నిరీక్షణ..
- నేడు విద్యుత్ సరఫరాను ప్రారంభించనున్న తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా// వైరా టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)
నేలకొండపల్లి : తరతరాలుగా ఆ ఇళ్లలో రాత్రులంటే చీకట్లతో సావాసమే.. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎందరో పాలకులు వచ్చినా ఆ నిరుపేదల జీవితాల్లో పొద్దు పొడవలేదు! కానీ, వారి దశాబ్దాల చీకటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. నేలకొండపల్లి రెండో వార్డు బౌద్ధ స్తూపం సమీపంలో నివసించే సుమారు 30 గంగిరెద్దుల, రాజాల కుటుంబాల ఆవేదనను పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) వినడమే కాకుండా, పట్టుబట్టి పరిష్కరించారు. మూడు నెలల క్రితం బాధితులు ఇచ్చిన వినతికి తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి విద్యుత్ అధికారులను ఆదేశించి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ప్రతి ఇంటికీ కరెంట్ సౌకర్యాన్ని సమకూర్చారు.

### నేడు విద్యుత్ సరఫరా ప్రారంభం..

ఈ రోజు సాయంత్రం (శనివారం) 6:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించనున్నారు. దశాబ్దాల నాటి తమ చీకటి జీవితాల్లో వెలుగులు నింపి, మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ కుటుంబాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## భద్రాచలం వద్ద గోదావరికి మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది





- క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.
- ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం.
- లోతట్టు ప్రాంతాల ప్రజలు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి...జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ –:
భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 10.00 గంటలకు గోదావరి నీటిమట్టం 56.00 అడుగులకు చేరుకుని మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరిలో 15,90,778 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం ఉదయం భద్రాచలం గోదావరి స్నాన ఘాట్లు, కరకట్ట ప్రాంతం,భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారి వెంట వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం, నీటిమట్టం పెరుగుతున్న పరిస్థితి, ప్రభావిత గ్రామాల పరిస్థితి, సహాయక చర్యల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల ప్రజలనుటామ్‌టామ్, మైకింగ్ ద్వారా నిరంతరం అప్రమత్తం చేయాలని, గ్రామాల్లో ప్రజలకు పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ఆలస్యం చేయకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని, ఎవరూ తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టకుండా అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, నాణ్యమైన భోజనం, పారిశుద్ధ్య వసతులు, విద్యుత్, వైద్య సేవలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి పునరావాస కేంద్రంలో వైద్య బృందాలు, తాగునీటి సరఫరా, విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అనంతరం భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారి వెంట వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, వరద నీరు చేరిన ప్రాంతాల్లో వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు బ్యారికేడ్లను దాటి వెళ్లకుండా పోలీసు శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు.ప్రజలు గోదావరి నదిలో స్నానాలు చేయడం, ఈత కొట్టడం, వరద నీటిలోకి వెళ్లడం, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం, వంతెనలు, కరకట్టలు, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలకు వెళ్లడం వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద నీటిలో చేపలు పట్టేందుకు లేదా పడవల ద్వారా ప్రయాణించేందుకు ఎవరూ ప్రయత్నించరాదని హెచ్చరించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా 24ఐ7 ఫ్లడ్ కంట్రోల్ రూమ్ (08744-241950) లేదా వాట్సాప్ నంబర్ 9392919743ను సంప్రదించాలని తెలిపారు. విద్యుత్ తీగలు నీటిలో పడిన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులను వరద నీటి సమీపానికి వెళ్లనివ్వవద్దని, పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అవసరమైన మందులు, తాగునీరు, ముఖ్యమైన పత్రాలు, అవసరమైన వస్తువులను వెంట తీసుకుని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలను విస్తృత స్థాయిలో కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు సహకరించి అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.



## ఆదివాసి చట్టాలను ఉల్లంఘించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న డిమాండ్.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఆగస్టు1/ అక్షర న్యూస్–:
ఆదివాసి చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా అక్రమంగా ఏజెన్సీ భూమిలో ఇందూ గార్డెన్ నిర్మాణం చేపట్టిన యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులతో కలిసి వారు మాట్లాడారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన స్థలంలో అక్రమంగా ఇందూ గార్డెన్ ను నిర్మించారని నాయక్ పోడ్ సంఘం నాయకులు 10 సంవత్సరాల క్రితం ఐటిడిఏ ఉట్నూర్ కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ సదరు యజమాని సిపిసి కోర్టుకు వెళ్ళగా అక్కడ కూడా ఆదివాసులకి న్యాయం జరిగిందన్నారు. ఈనెల 28 న రాష్ట్ర ప్రభుత్వం ఇందూ గార్డెన్స్ ను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలిస్తూ తీర్పునిచ్చిందన్నారు. ఆదివాసుల భూముల్లో భూభకాసురులు భూదందాకు తెరలేపారని ఏజెన్సీ జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు. మందమరి ఏజెన్సీ ప్రాంతంలో భూములు కొనడం కానీ అమ్మడం కానీ జరగదని ఇది ప్రజలు గమనించాలని కోరారు. ఆదివాసుల భూముల్లో తప్పుడు పత్రాలు సృష్టించి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గుడిసెలు వేసుకునే జీవించే వారిపై మా పోరాటం కాదన్నారు. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భూదందకు తెర లేపుతున్న భూభకాసురులపై మా పోరాటం ఎప్పుడు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇందూ గార్డెన్ ను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆదివాసుల హక్కులను కాపాడాలని అధికారులను కోరారు. రాజ్యాంగబద్ధంగా తమకు వచ్చిన హక్కులను కాపాడాలని ప్రజాప్రతినిధులు, అధికారులు తమ హక్కులకు భంగం కలిగించకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరుణ్ కుమార్ నాయక్ పోడ్ జిల్లా నాయకులు పి. పృథ్వీరాజ్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. రాజేష్ నాయక్, పోడ్ మండల అధ్యక్షులు జి. రమణ, నాయక్ పోడ్ యువ నాయకులు ఆడే జంగు, నాయక్ పోడ్ జిల్లా అధ్యక్షుడు పెంద్రం హనుమంతరావు, మడావి ఆనందరావు, పెంద్రం ప్రభాకర్, శ్రీరామ్ గణపతి, మంగ శ్రీకాంత్, కుడుమతి తిరుపతి సోయం జంగు లో పాల్గొన్నారు.



## చందానగర్ బాలాజీ జ్యువెలరీలో భారీ చోరీ..

- రంగంలోకి పోలీసుల బృందం



శేరిలింగంపల్లి జోన్ ఆగస్టు 1 క్రైమ్ న్యూస్ ప్రతినిధి: చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దుండగులు, వెనుక గది నుంచి ముందు గదికి మధ్య ఉన్న తలుపుకు కూడా రంధ్రం చేసి షాప్‌లోని బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్కనే ఉన్న బాలాజీ జ్యూవెలరీ షాప్ వెనుక భాగంలోని ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తొలగించి గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దుండగులు, వెనుక గది నుంచి ముందు గదికి మధ్య ఉన్న తలుపుకు కూడా రంధ్రం చేసి షాప్‌లోని బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 7 తులాల బంగారం, 4 కిలోల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న



వెంటనే డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ సీహెచ్. వై. శ్రీనివాస్ కుమార్, సీసీఎస్, ఎస్‌వోటీ, చందానగర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటన స్థలంలో క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీతోపాటు సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు పోలీసులు తెలిపారు.

## ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ డ ప్లేస్‌మెంట్ జాబ్ మేళా....ప్రిన్సిపాల్ సక్రు

- ఆగస్టు 6న ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లిలో నిర్వహణ..
- ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన
- ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యం..
- అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

ప్రభుత్వ ఐటీఐ/అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), టేకులపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం 100 శాతం అప్రెంటిస్‌షిప్ డ ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ జి. సక్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించ నున్నట్లు తెలిపారు. ఐటీఐ, ఏటీసీలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (టి.ఓ.), ఖమ్మంను 9989637594 నంబర్‌లో సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

## 13వ వార్డులో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయిస్తున్న వార్డ్ కౌన్సిలర్ ముళ్ళపాటి విజయ సీతారాములు



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

ఇటీవల కురిసిన వర్షాలకు వైరా మున్సిపాలిటీలోని 13వ వార్డులో అంతర్గతంగా ఉన్నటువంటి కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయి.. వాటిని మరమ్మత్తు చేయించాలనే వార్డు ప్రజల కోరిక మేరకు మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్ర రావు తో మాట్లాడి ఆ రోడ్లపై రెడ్ మిక్స్ గ్రావెల్ తోలించి చదును చేయించి స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్న మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములులి


లిఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ బాడిస రవి రేచర్ల పుల్లయ్య ఐజె రెడ్డి అక్కశెట్టి శ్రీనివాసరావు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భావప్రకటనా స్వేచ్ఛ పరిరక్షణే ముఖ్యం

- ద్వేషపూరిత ప్రసంగాల నియంత్రణ అవసరం.
- సహజ న్యాయసూత్రాలకు భంగం కలగొద్దు.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



హైదరాబాద్ / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ –: ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛకు ఎలాంటి భంగం కలగకుండా ద్వేషపూరిత ప్రసంగాల నిరోధక బిల్లులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్వేషపూరిత ప్రసంగాలు, ద్వేషపూరిత నేరాల (నిరోధక) బిల్లు – 2026పై అసెంబ్లీ స్పీకర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సెలెక్ట్ కమిటీ తొలి సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. కమిటీ చైర్మన్, మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యునిగా పాల్గొన్న కూనంనేని సాంబశివరావు అనంతరం మీడియాతో మాట్లాడారు. ద్వేషపూరిత వ్యాఖ్యలను అరికట్టే క్రమంలో సాధారణ పౌరుల రాజకీయ విమర్శలకు, భావప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా స్పష్టమైన సరిహద్దులు నిర్ణయించాలని సూచించారు. బిల్లులోని ద్వేషపూరిత ప్రసంగాల నిర్వచనం, శిక్షలు, జరిమానాలు, డిజిటల్ మీడియా నియంత్రణ నిబంధనలను క్షుణ్ణంగా సమీక్షించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా సాహిత్యం, కళలు, పరిశోధనలు, సమాజ హితం కోసం చేసే విమర్శలకు ఈ చట్టం నుండి మినహాయింపు ఇచ్చేలా సహజ న్యాయసూత్రాలను పొందుపరచాలన్నారు. వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు అన్ని పక్షాల అభిప్రాయాలతో సమగ్ర నివేదికను శాసనసభకు సమర్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.



## మందమర్రి ఏరియాలో జూలై మాసంలో 106% బొగ్గు ఉత్పత్తి

- ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఆగస్ట్ 1/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ జూలై--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత మరియు కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన జూలై మాసంలో మందమర్రి ఏరియా 106% బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 105% ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు. ఈ నెల మందమర్రి ఏరియాలోని కెకె–05 గని మరియు కెకె ఓసి.గనులు 100% ఉత్పత్తి సాధించాయని, ఈ ప్రగతికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉద్యోగికి, సూపర్‌వైజర్లకు మరియు అధికారులకు జి.ఎం శుభాకాంక్షలు తెలిపారు. అండర్ గ్రౌండ్ (అంతర్గత) గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగుతోందని, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉద్యోగులు మరియు అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో 100% ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ మరియు నాణ్యతతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ప్రతి నెలా వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని. సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్లు, సి.పి.ఆర్.ఎం.ఎస్ , క్యాంటీన్ వంటి పలు అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ?ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న అనేక ఫైళ్లను క్లియర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ?ఈమధ్య గాలివాన కారణంగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, వర్క్‌షాప్ సిబ్బంది శ్రమించి కాలనీలకు తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమధ్య ?విపరీతమైన గాలి, వర్షాలకు ప్రధాన రహదారులపై వృక్షాలు కూలిపోయి రవాణా నిలిచినప్పుడు, మున్సిపల్ మరియు పోలీస్ అధికారుల అభ్యర్థన మేరకు మన రెస్క్యూ టీమ్ సభ్యులు వెళ్లి రోడ్ల పైపడిన వృక్షాలను క్లియర్ చేశారన్నారు. ఈ రెండు మూడు రోజుల నుండి భారీగా కురిసిన వర్షాలకు ?రామకృష్ణాపూర్ లో ఇండ్ల గోడలు, కప్పులు కూలిపోయిన బాధిత కుటుంబాల కోసం ఆర్కేపీలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట గనులకు వెళ్లే రహదారికి ఇరువైపులా మరియు ఖాళీ స్థలాలలో భారీగా మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) శ్రీ బాలాజీ భగవతీ జా, డి.జి.ఎం (పర్సనల్) అశోక్, డి.జి.ఎం (ఐ.ఈ.డి) కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బద్లావ్ జరూరి హై' నినాదంతో ఊరూరా నిరసనగళం

- ఆగస్టు 6 నుంచి జిల్లాలో ప్రజాచైతన్య యాత్రలు.
- ప్రజావ్యతిరేక విధానాలపై ఊరూరా నిరసనగళం.
- ప్రచార గోడప్రతులను విడుదలచేసిన సిపిఐ జిల్లా బృందం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ –: ప్రజావ్యతిరేక విధానాలపై ఊరూరా నిరసనగళం విన్పిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఆగష్టు 6వ తేదీ నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. శనివారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో యాత్రకు సంబంధించిన ప్రచార గోడప్రతులు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బద్లావ్ జరూరి హై – మార్పు కావాలి' నినాదంతో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పాలకులు నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందడం లేదని, పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని మండిపడ్డారు. ఈవీఎంల నిర్వహణపై అనుమానాలు ఉన్నందున భవిష్యత్తు ఎన్నికలను బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగులు నిరాశలో కూరుకుపోతున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలులో కాలయాపన చేయడం, కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల హక్కులను హరించడం, దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. అదేవిధంగా భద్రాద్రి జిల్లాలో ప్రధాన సమస్యలైన పోడు భూములకు పట్టాలు అందక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, సీతారామ ప్రాజెక్టు జలాలు రైతాంగానికి అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు భద్రత, సంక్షేమ చట్టాలు లేక కనీస వేతనాలు అమలకు నోచుకోవడం లేదని, భూ నిర్వాసితులకు సమగ్ర పరిహారం చెల్లించడంలో పాలకులు అలసత్వం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఎస్ కె ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడాలి

- రోగులకు నాణ్యమైన చికిత్స, మందులు అందించాలి.
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు.




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / ఆగష్టు 01 / అక్షరం న్యూస్ –:

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత మెరుగుపడాలని, అవసరమైన మందులు, ఆధునిక వైద్య సౌకర్యాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ విజయరమణారావు మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని, వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యేక వైద్య సేవలు నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన పరికరాల సమీకరణ, నిపుణులైన వైద్యుల నియామకం, అత్యవసర మందుల కొనుగోలు వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. గర్భిణులను తిరస్కరించకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని, తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులను ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే పనులకే వినియోగించాలని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రోగులు ఇబ్బందులు పడకుండా సేవలను సమర్థంగా నిర్వహించాలని, తల్లి–శిశు ఆరోగ్య సేవలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కె. శ్రీధర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, మున్సిపల్ ఉపాధ్యక్షురాలు ముస్కాన్ నాజ్, రెడ్‌క్రాస్ సంఘం జిల్లా కార్యదర్శి కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, ఆసుపత్రి నివాస వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద ఉధృతమైన గోదావరి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఉదయం 11- మధ్యాహ్నం 1 గంటల మధ్య

56.10 అడుగులకు నీటిమట్టం చేరి..మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో.. ఉన్నతాధికారులకు పలు సూచనలు..



ఖమ్మం జిల్లా/ టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నది మరింత ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట సమయం దాకా గోదావరి వరద ఉధృతి 56.10 అడుగులుగా, 15,96,899 క్యూసెక్కులుగా, మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న విషయం తెలుసుకుని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా అత్యవసర సమీక్ష..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి తాజా పరిస్థితులపై ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. గోదావరి వరద ఉధృతి, సహాయక

చర్యల తీరుపై చర్చించి సూచనలు చేశారు.

నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున కరకట్టల వెంబడి, లీకేజీలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది ద్వారా

నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.

ఏజెన్సీలో రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాల్లో..

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా మరియు అత్యవసర సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. నిర్వాసితులకు తాగునీరు, వైద్యం, భోజన వసతి సక్రమంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.


## భద్రాచలం వద్ద ఉధృతమైన గోదావరి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ఉదయం 11- మధ్యాహ్నం 1 గంటల మధ్య
- 56.10 అడుగులకు నీటిమట్టం చేరి..మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో.. ఉన్నతాధికారులకు పలు సూచనలు..





ఖమ్మం జిల్లా/ టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నది మరింత ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట సమయం దాకా గోదావరి వరద ఉధృతి 56.10 అడుగులుగా, 15,96,899 క్యూసెక్కులుగా, మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న విషయం తెలుసుకుని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా

అత్యవసర సమీక్ష..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి తాజా పరిస్థితులపై ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. గోదావరి వరద ఉధృతి, సహాయక

చర్యల తీరుపై చర్చించి సూచనలు చేశారు.నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున కరకట్టల వెంబడి, లీకేజీలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది ద్వారా


నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.

ఏజెన్సీలో రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాల్లో..

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా మరియు అత్యవసర సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. నిర్వాసితులకు తాగునీరు, వైద్యం, భోజన వసతి సక్రమంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.


# సదరం--యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి...






- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం--
- యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు..
- సదరం--యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం--యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి...






- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి..
- పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/ఖమ్మం టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలోని చెరువులు, సరస్సులు, నదీ తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల వద్ద ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పన, అందుబాటు లో ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు లేక్, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనూరు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించా లని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పర్యాటక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడబోమని పేర్కొన్నారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా, నాణ్యత తో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించా లని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, టీజీటీడీసీ, సీపీఎస్‌ఏ ప్రతినిధులు ఎన్. రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, స్మిత, హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐ-క్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెహందీ పోటీల సందడి






- ఉత్సాహంగా సాగిన కల్చరల్ డే కార్యక్రమం.
- విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్ అల్లు అనిత

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ :- ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి శనివారం నిర్వహించే కల్చరల్ డే కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మెహందీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారగా, విద్యార్థినులు సృజనాత్మకంగా మెహందీ డిజైన్లు రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి అల్లు అనిత మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మెహందీ పెట్టుకోవడం సంప్రదాయపరంగా మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగానూ ప్రయోజనకరమని తెలిపారు. మెహందీ శరీరంలోని వేడిని తగ్గించడంతో పాటు వర్షాకాలంలో తేమ కారణంగా చేతులు, కాళ్ళు, గోర్ల వద్ద ఏర్పడే బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో తోడ్పడుతుందని చెప్పారు. అలాగే రక్త ప్రసరణను మెరుగుపరచి వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో కూడా మెహందీ ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు.

విజేతలకు బహుమతులు

అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ శ్రీమతి అల్లు అనిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కే. పావని (ద్వితీయ సంవత్సరం బైపీసీ), రెండో బహుమతి సి. హెచ్. తన్వి (ప్రథమ సంవత్సరం సీఈసీ), మూడో బహుమతి జి. వెంకట రమ్య (ద్వితీయ సంవత్సరం సీఈసీ), నాలుగో బహుమతి హేమ సంజన ((ప్రథమ సంవత్సరం హెచ్ఈసీ) అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీమతి ఎస్.కె. సహజ, అధ్యాపకులు శిరీష, సృజనతో పాటు కళాశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అవసరమైతే దీనికి ఇంకా ఆకర్షణీయమైన బ్యానర్ హెడ్‌లైన్ లేదా బాక్స్ ఐటమ్ కూడా సిద్ధం చేస్తాను.



## గంజాయి కేసును ఛేదించిన పోలీసులు

- వివరాలు వెల్లడించిన సీఐ రమేష్, ఎస్సై జగదీష్

చిగురుమామిడి/ఆగస్టు 01, అక్షరం న్యూస్:
చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందుర్తి గ్రామంలో నమోదైన అక్రమంగా నిల్వ చేసిన గంజాయి కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి శనివారం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ బొల్లం రమేష్,ఎస్సై జగదీశ్వర్ లు వెల్లడించారు.ఇందుర్తి సమీపంలో గంజాయి సరఫరా జరుగుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో చిగురుమామిడి పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా నిందితులు కొండాపూర్ గ్రామనికి చెందిన తోడేటి శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన మల్లం సదానందం, కదలికలపై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మరియు ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో అక్రమంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

## ఎల్నినో ప్రభావ తీవ్రత - ప్రత్యామ్నయ మార్గాల గూర్చి సమీక్ష

- చొప్పదండి పీఏసీఎస్ లో సమీక్ష కార్యక్రమం
- పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష కార్యక్రమం




చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 01( అక్షరం న్యూస్ )
చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సహకార సంఘం ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావ తీవ్రత తగ్గించేందుకు తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ మార్గాల గురించి మండల రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు . ఇట్టి కార్యక్రమములో అత్మ ఛైర్మన్ కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ సొసైటీ డైరెక్టర్ మారు తిరుపతి రెడ్డి, కుర్ర రాజయ్య, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సేవా సమితికి లయన్స్ క్లబ్బులు 50 కుర్చీలు విరాళం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్ట్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: ఎన్టీపీసీ ప్రాంగణంలోని సాయి సేవా సమితికి లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో శనివారం 50 కుర్చీలను విరాళంగా అందజేశారు. జోన్ చైర్‌పర్సన్ లయన్ కొమురవెల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం పీఎంజేఎఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా లయన్ వల్లాల కృష్ణహరి జిల్లా కేబినెట్ కార్యదర్శి, లయన్ నార్ల ప్రసాద్ ఎంజేఎఫ్, లియో టు లయన్ జిల్లా సమన్వయకర్త, లక్ష్మయ్య (మైక్రో క్యాబినెట్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి సేవా సమితి సమాజ సేవలో విశేష కృషి చేస్తోందని ముఖ్య అతిథులు కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి క్లబ్‌లను అభినందించారు.కార్యక్రమంలో మామిడిపల్లి శ్రీధర్ (కంటి పరీక్షల శిబిరాలు), క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు, మాజీ కోశాధికారులు కోదాటి ప్రవీణ్, అనుగం కృష్ణమూర్తి, దొండపాటి మహేందర్ రెడ్డి, కొమురవెల్లి రాహుల్, చిట్టిమల్ల కిషోర్, ఎతిరాజ్ సురేష్, ఇల్లెందుల శ్రీనివాస్, రెడ్డి రవీందర్ రెడ్డి, చింతకింది కృష్ణ, ధరణి పోశం, దొంతుల గంగాధర్, కొమురవెల్లి రోహిత్, బుర్ర దేవేందర్ గౌడ్, కొమురవెల్లి రవితేజ, సాయి సేవా సమితి ప్రధాన కార్యదర్శి బయ్యపు అశోక్ రెడ్డి, వేణు, బుర్ర నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల అమలులో నిర్లక్ష్యం సహించం...






- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- బ్యాంకు లింకేజీ, రుణాల వసూళ్లు, మహిళా సంఘాల ఆర్థిక సాధికారతపై ప్రత్యేక దృష్టి..
- సెర్ప్ కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/ టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)
జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేసి, స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని, లక్ష్యాల అమలులో నిర్లక్ష్యం సహించమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సెర్ప్ కార్యక్రమాల అమలు, వీఓ భవనాల నిర్మాణం, బ్యాంకు లింకేజీ, రుణాల వసూళ్లు, పీఎంఎఫ్ఎంఈ యూనిట్లు తదితర అంశాల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వీఓ భవనాల ప్రతిపాదనలు పంపే సమయంలో స్థల వివాదాలు లేని ప్రాంతాలనే ఎంపిక చేయాలని, వీఓ భవనాలకు స్థలాలను ప్రతిపాదించే ముందు రెండు, మూడు సార్లు క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి మాత్రమే పంపించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి నెల ఎంతమంది స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలకు అర్హులవు తున్నారో ముందస్తు ప్రణాళికతో గుర్తించి, లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా నెలవారీ లక్ష్యాలను నిర్ధారించి, బ్యాంకు లింకేజీపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.రుణాలు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) శాతాన్ని తగ్గించేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెంతో పాటు ఇతర ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని ఎన్‌వోసీలు, అనుమతులు త్వరితగతిన పొందాలని ఆదేశించారు. ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..

వీఓ భవనాల స్థల సమస్యలను పరిష్కరించేందుకు వచ్చే శుక్రవారం నాటికి ప్రత్యామ్నాయ స్థలాల ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బ్యాంకు లింకేజీ లక్ష్యం ఇప్పటి వరకు 12 శాతం మేర సాధించామని, ఇది రాష్ట్ర సగటుతో సమానమని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్‌పీఏ 1.68 శాతంగా ఉందని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, అడిషనల్ డిఆర్డిఓ, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్, డిఆర్డిఏ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బురదమయమైన రోడ్లకు తక్షణ మరమ్మతులు..





- చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 1 (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని అంతర్గత
రోడ్ల అభివృద్ధి, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో మరమ్మతులు జరుగుతున్న కూరగాయల మార్కెట్ రోడ్డు, వాసవి కళ్యాణ మండపం రోడ్డును ఆమె పరిశీలించారు .ఈ సందర్భంగా ఏఈ శ్రీమన్యాకు పలు సూచనలు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను ప్రాధాన్యత ఆధారంగా గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలోని అన్ని అంతర్గత రోడ్లను దశలవారీగా మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ రామచంద్రరావుకుసూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లు బురదమయంగా మారి ప్రజలు తీవ్రఇబ్బందులుఎదుర్కొన్నారని చెప్పారు. విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి మరమ్మతుస్త్రపనులుప్రారంభించాలని ఆదేశించామని తెలిపారు. ప్రస్తుతం బురదగా మారిన రోడ్లపై ఎస్‌డస్ట్, కంకర వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తామని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ టౌన్షిప్ శ్రీరామ హృదయ కలశ శోభాయాత్రతో ఆధ్యాత్మిక శోభ





జ్యోతి నగర్ ఎన్టిపిసి1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
జగదాచార్యులు త్రిదండి చిన్న రామానుజ జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర 'యతీంద్ర సప్తతి' ఉత్సవాల సందర్భంగా అహోబిల జీయర్ స్వామి సూచనల మేరకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో శనివారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.'శ్రీరాముని మదిలో నింపండి -- శ్రీరాముని మదిలో చేరండి' అనే సందేశంతో సాయంత్రం కాకతీయ ఫంక్షన్ హాల్ నుంచి శ్రీరామ హృదయ కలశ శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. వేదమంత్రాల నడుమ, శ్రీరామ నామస్మరణతో సాగిన ఈ శోభాయాత్రలో మహిళలు, యువత, చిన్నారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.అనంతరం హరిహర దేవాలయ సముదాయంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్న భక్తులు సత్సంగ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర వికాస తరంగిణి రూపొందించిన ప్రతినిత్యం ఇంటింటా సత్సంగం కార్యక్రమంలో భాగంగా చిన్నజీయర్ స్వామితో గళం కలిపి భక్తులు సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పారాయణం చేశారు.ఈ సందర్భంగా భక్తులు గురుపరంపరను స్మరించుకుంటూ యతీంద్ర సప్తతి తిరునక్షత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించి గురుకానుకను సమర్పించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, ఆలయ నిర్వాహకులు, ఎన్టీపీసీ టౌన్‌షిప్‌కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## కొలిమికుంట ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



చొప్పదండి /కరీంనగర్ ఆగస్టు 01( అక్షరం న్యూస్ )
చొప్పదండి మండలంలోని కొలింగుంట గ్రామంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజున తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో తల్లిపాల యొక్క విశిష్ట గురించి అలాగే ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. తల్లిపాలను శిశువులకు రెండు సంవత్సరాల పాటు తప్పకుండా ఇవ్వాలని తల్లులకు వివరించారు. అలాగే శిశువుల యొక్క ఇంటింటికి సందర్శన చేసి పుస్తకాలలో రికార్డు నమోదు చేయాలని సూచించారు. ఈ యొక్క తల్లిపాల కార్యక్రమంలో పులిగుంట గ్రామ సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, ఐసిడిఎస్ సిపిడివో నర్సింగరాణి, ఏసిడిపిఓ మణి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ సుధారాణి,మస్రత్, డాక్టర్ అరుణ్, అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, ఏఎన్ఎం సుమలత, ఆశ కార్యకర్త సుజాత, శిశువులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఆస్పత్రి ఎదుట రసాయన పరిశ్రమ... నిబంధనలు ఏమంటున్నాయి..?

- 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణంతో కొత్త చర్చ
- సున్నిత ప్రాంతాల్లో రసాయన పరిశ్రమల నిర్వహణకు ఎలాంటి నిబంధనలు..?
- ప్రజారోగ్య భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేవి..?




భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /ఆగస్టు 1/అక్షరం న్యూస్ :- అశ్వారావుపేట పట్టణంలోని సత్తుపల్లి రోడ్డులో రసాయన పరిశ్రమకు ఎదురుగా 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కొనసాగుతుండటంతో ప్రజారోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, భద్రతా నిబంధనల అమలుపై చర్చ జరుగుతోంది. పరిశ్రమల అభివృద్ధి ఎంత అవసరమో, ప్రజల ఆరోగ్య రక్షణ కూడా అంతే ముఖ్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రసాయన పరిశ్రమలు పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

పర్యావరణ చట్టాల అమలు తప్పనిసరి

రసాయన పరిశ్రమలు పర్యావరణ (పరిరక్షణ) చట్టం--1986, జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం--1974, వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం--1981, ఫ్యాక్టరీల చట్టం--1948తో పాటు ఇతర సంబంధిత నిబంధనలకు లోబడి కార్యకలాపాలు నిర్వహించాలి. పరిశ్రమల నుంచి వెలువడే గాలి ఉద్గారాలు, వ్యర్థ జలాలు, ప్రమాదకర వ్యర్థాలు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే నిర్వహించాల్సి ఉంటుంది. కాలుష్య నియంత్రణ పరికరాలు నిరంతరం పనిచేసేలా చూడాల్సిన బాధ్యత పరిశ్రమ యాజమాన్యంపై ఉంటుంది.

వ్యర్థాల నిర్వహణలో రాజీ వద్దు

రసాయన పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే ద్రవ, ఘన, ప్రమాదకర వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేసి, చట్టబద్ధంగా నిర్వహించాలి. శుద్ధి చేయని వ్యర్థాలను బయటకు విడుదల చేయడం చట్టవిరుద్ధం. భూగర్భ జలాలు, సమీప జలవనరులు, వ్యవసాయ భూములపై ప్రతికూల ప్రభావం పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దీనిపై సంబంధిత శాఖలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత కూడా ఉంది.

అత్యవసర భద్రతా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి

రసాయన పరిశ్రమల్లో అగ్నిప్రమాదం, రసాయన లీకేజీ వంటి ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే స్పందించేందుకు అత్యవసర కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలి. అగ్నిమాపక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, అత్యవసర పరిస్థితులపై సాధన విన్యాసాలు, హెచ్చరిక వ్యవస్థలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని భద్రతా నిబంధనలు సూచిస్తున్నాయి.

ఆస్పత్రి నిర్మాణంతో పెరిగిన బాధ్యత

పరిశ్రమకు ఎదురుగా నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. రోజూ వందలాది మంది రోగులు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు వైద్య సేవలు పొందే అవకాశం ఉండటంతో పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత, నీటి నాణ్యత, భద్రతా ప్రమాణాలు, అత్యవసర స్పందన వ్యవస్థలపై సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికీ ప్రాధాన్యం

పరిశ్రమలు ప్రాంతీయ అభివృద్ధికి, ఉపాధి కల్పనకు అవసరమే. అదే సమయంలో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. చట్టాలు నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం, సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం, పరిశ్రమలు భద్రతా చర్యల్లో పారదర్శకత పాటించడం ద్వారా ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎల్లంపల్లి రిజర్వాయర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన ప్రాజెక్టు
- మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని ఎన్‌డీఎస్‌ఏ సూచించింది
- ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, లిరామగుండం నియోజవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాగూర్ గారులి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా లి మాట్లాడుతూ,లి 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారని, 1959లో కడెం ప్రాజెక్టుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందన్నారు. 2004 జూలై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తుండగా, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టుకు దివంగత శ్రీపాదరావు పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ అప్పటి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండేదని, ఇక్కడి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ పలు కారణాల వల్ల సాధ్యపడలేదన్నారు.జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని లిఖితపూర్వకంగా సూచించిందని తెలిపారు. ఇటీవల జరిగిన సాంకేతిక సమావేశంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్‌డీఎస్‌ఏ అధికారులు కూడా నిపుణుల కమిటీ సూచనల మేరకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు.డీపీఆర్ ప్రకారం షీట్‌పైల్ ఫౌండేషన్ నిర్మించాల్సి ఉండగా స్కాంట్ పైల్ ఫౌండేషన్ నిర్మించారని, మూడు బ్యారేజీల పునాదుల నాణ్యతపై



నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. గత రెండు నెలలుగా ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనల మేరకు మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు గంట గంటకు నీటిని ఎత్తిపోస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని విమర్శించారు.ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న



మంత్రి, గత 34 నెలలుగా కాళేశ్వరం మూడు బ్యారేజీల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా ఎత్తిపోకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి 340 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించామని, 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.80 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులను సందర్శించి ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రకృతి అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండుతున్నాయని, రైతులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తోందన్నారు.కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి ఎన్‌డీఎస్‌ఏ అనుమతించలేదని, దీనిపై అనవసర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు నీటి తరలింపు పనులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని, మిడ్ మానేరు, ఫ్లడ్ ఫ్లో కాలువ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించబడినవేనని పేర్కొన్నారు.రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ,లి కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాసిరకంగా నిర్మించడంతోనే దెబ్బతిన్నాయని అన్నారు. గురుత్వాకర్షణ ద్వారా నీరు వచ్చే అవకాశమున్నప్పటికీ భారీ ఎత్తిపోతల ద్వారా వేల కోట్ల రూపాయల విద్యుత్ వ్యయం జరిగేలా ప్రాజెక్టు రూపొందించారని విమర్శించారు. నీటిపారుదల రంగంలో తుగ్లక్ నిర్ణయాలతో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, గడ్డం వినోద్ కుమార్, వెడ్మ బొజ్జు , , రామగుండం మేయర్ మహంకాళి స్వామి, అంతరం మండల మరియు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై నిర్లక్ష్యం.. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- మూడేళ్లు గడిచినా నిధులు, సొంత భవనం, కనీస వసతులు కరువు.
- అరకొర సౌకర్యాలతో నామమాత్రంగా సాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / ఆగస్టు 1 / అక్షరం న్యూస్ :- అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభమై మూడేళ్లు పూర్తయినా, నేటికీ కనీస మౌలిక




వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత భవనం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాల పై అంతస్తులో అరకొర గదుల్లో తరగతులు నిర్వహిస్తుండగా, కళాశాలకు ఇప్పటి వరకు తగిన నిధులు కేటాయించకపోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### పేరు బోర్డు కూడా లేని పరిస్థితి

కళాశాల అని గుర్తించేలా బయట కనీసం పేరు బోర్డు కూడా లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. సొంత భవనం లేక తాత్కాలిక గదుల్లోనే విద్యాబోధన కొనసాగుతుండడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు.

### పారిశుద్ధ్యం కరువు

తరగతులు ప్రారంభమైనప్పటికీ గదుల్లో పారిశుధ్య నిర్వహణ లేక చెత్తాచెదారం పేరుకుపోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గదులను శుభ్రం చేసేందుకు కనీస పారిశుధ్య సిబ్బంది కూడా లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.

### తగ్గుతున్న అడ్మిషన్లు

మౌలిక వసతుల కొరత కారణంగా కళాశాలలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. గత విద్యాసంవత్సరంలో 20 మంది, ఈ ఏడాది 35 మంది చేరడంతో ప్రస్తుతం మొత్తం 55 మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు. ఏడుగురు గెస్ట్ ఫ్యాకల్టీతో కళాశాల కొనసాగుతోంది.



### పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ నియామకంపై విమర్శలు

సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపి అశ్వారావుపేట కళాశాలకు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెండు కళాశాలల బాధ్యతలు నిర్వర్తించాల్సి రావడంతో ఇక్కడ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే హామీల అమలుపై ప్రశ్నలు

కళాశాలకు అద్దె భవనం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని స్థానికులు అంటున్నారు. గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉన్నత విద్య అందించాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

### ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వివరణ

ఈ అంశంపై ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గోపిని వివరణ కోరగా, సోమవారం నుంచి పారిశుధ్య పనులు చేపడతామని, ఇప్పటికే గెస్ట్ లెక్చరర్లను నియమించామని తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అద్దె భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, కళాశాల అభివృద్ధికి పట్టణ ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం, అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది, పారిశుధ్య కార్మికులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609